Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 152 | Tuesday : 27.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :152 | మంగళవారం : 27.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

## ప్రపంచానికి భారత్ పవర్ చూపించాం

- మేడిన్ ఇండియా వస్తువులు ఉపయోగించాలి..వారి అభివృద్ధికి పాటు పడాలి
- రాజకీయ ప్రయాణంలో మే 26 ముఖ్యమైన రోజు
- రైల్వే రంగానికి కొత్త శక్తి
- ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదు
- ఇది మన భారతీయ విలువలు, భావాల వ్యక్తీకరణ

## సీఎం చంద్రబాబు ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో

# పెరిగిన వేగం

- హెచ్డీబర్లే పొగాకు 75 మిలియన్ కేజీల దిగుబడి
- ఇప్పటికే 21 మిలియన్ కేజీల కొనుగోళ్లు
- ఇంకా రైతుల వద్ద 54 మిలియన్ కిలోల నిల్వలు
- పొగాకు అమ్మకాలను సమీక్షించేందుకు కంట్రోల్ రూమ్ నెంబర్‌ను 0863-2358531 ప్రభుత్వం ఏర్పాటు
- కొనుగోలుపై అన్ని పొగాకు కంపెనీలకు ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు
- కొనుగోళ్లపై ప్రతి రెండు రోజులకు ఒకసారి తనకు నివేదించాలని అధికారులకు ఆదేశించారు.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో వేగం పెరిగింది. పొగాకు రైతుల సమస్యలపై ఈ నెల(మే) 16వ తేదీన అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సమీక్ష అనంతరం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. హెచ్డీబర్లే పొగాకు 75 మిలియన్ కేజీల దిగుబడి రాగా.. ఇప్పటికే 21 మిలియన్ కేజీల కొనుగోళ్లు జరిగాయి. ఇంకా రైతుల వద్ద 54 మిలియన్ కిలోల నిల్వలు ఉన్నాయి. ఈ నిల్వల్లో - మిగతా3లో



## కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ నోటీసులు

- భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసు
- అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని బదులిచ్చిన కేటీఆర్
- "రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు
- సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. భారాస ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా - మిగతా3లో

## జడ్జి నోట్ల కట్టల వ్యవహారం.. ఆ లేఖలో వివరాలను బహిర్గతం చేయలేం

- కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ రూపొందించిన నివేదికను బహిర్గతం చేయడం కుదరదు
- అందులో విషయాలను బహిర్గతం చేయాలంటూ ఆర్టీఐ వ్యవస్థ ద్వారా న్యాయస్థాన సమాచార అధికారికి దరఖాస్తు




## కొత్త చరిత్రకు నాంది.. కడప మహానాడుపై లోకేష్ మార్క్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కడప**

కడప జిల్లాలో మంగళవారం నుంచి జరగబోయే తెలుగు దేశం పార్టీ మహానాడుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున మహానాడుకు తరలివస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌తో పాటు పార్టీకి చెందిన అగ్ర నేతలు అందరూ కడపకు చేరుకున్నారు. రేపటి నుంచి ప్రారంభం కాబోయే కడప మహానాడుపై మంత్రి లోకేష్ మార్క్ కనిపించనుంది. పార్టీకి కొత్త లుక్ తెచ్చేలా సిక్స్ పాయింట్ ఫార్ములాలను ఆయన రూపొందించారు. తెలుగు జాతి - విశ్వ ఖ్యాతి, స్త్రీ శక్తి, పేదల సేవలో, యువగళం, అన్నదాతకు అండ, కార్యకర్తే అధినేత అంశాల్లో కొత్త విధానాలకు రూపకల్పన చేశారు. పార్టీ మూల సిద్ధాంతం స్ఫూర్తితో.. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త విధానాలపై మంత్రి లోకేష్ కసరత్తు చేశారు. ఫ్రెష్ లుక్.. యంగ్ బ్లడ్ థీమ్‌తో కడప మహానాడు ఉండబోతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహానాడును తొలిసారిగా కడపలో చేపట్టాలన్న నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకు రాయలసీమలో తిరుపతి మినహా మరే ప్రాంతంలోనూ మహానాడు జరగలేదు.



## మళ్లీ భయపెడుతున్న కరోనా..!

- దగ్గు, జలుబు ఉంటే టెస్ట్ చేయించుకోవాలా..?
- కరోనా జేఎన్.1 వేరియంట్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలు
- కరోనావైరస్ యొక్క ఇంక్యుబేషన్ పీరియడ్ 4-10 రోజులు
- గతంలో వచ్చిన కరోనా వేరియంట్ల తరహాలోనే ఈ వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ కూడా లక్షణాలు

# కొత్త పార్టీ ఖాయమా?

- ఎమ్మెల్సీ కవిత కీలక సమావేశం
- దామోదర్‌రావుతో పాటు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంఛార్జ్ గండ్ర మోహన్‌రావు కూడా సమావేశం
- ఇటీవల తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.
- కవిత వ్యాఖ్యలపై పార్టీ అధినేత కేసీఆర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ప్రచారం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

ఎమ్మెల్సీ కవిత కీలక సమావేశం ఆసక్తిగా మారింది. కవితతో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు భేటీ అయ్యారు. దామోదర్‌రావుతో పాటు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంఛార్జ్ గండ్ర మోహన్‌రావు కూడా సమావేశమయ్యారు. మూడు గంటలుపైగా కొనసాగిన ఈ సమావేశానికి.. కవిత కొత్త పార్టీ పెడుతుందన్న ప్రచారంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల తన తండ్రి - మిగతా3లో





## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ..!

- జ్యోతిని గతంలో ఐదు రోజుల రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.
- తాజాగా గడువు ముగిసిన నేపథ్యంలో కోర్టులో హాజరుపరిచారు
- ఇదిలా ఉండగా.. జ్యోతి మొబైల్ కాల్ వివరాలు తొలగించినట్లుగా పోలీసులకు నివేదిక

## ఈ 2న పంచాయతీ

# ఎన్నికలపై ప్రకటన

- ఆలస్యమైతే కాంగ్రెస్‌కు మరింత నష్టం.
- ఉన్నతాధికారులతో సీఎం భేటీ
- ఎన్నికల నిర్వహణపై సమాలోచన
- సన్నబియ్యం రేషన్‌కార్డులు రాజీవ్ యువవికాసంపైనే ఆశలు.
- ఆలస్యమైతే ఇంకా నష్టమనే భయం
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ పెద్దలు కీలక ప్రకటన చేయనున్నట్టు సమాచారం.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత జూన్ 5లోగా స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఎస్ఈసీ, నుంచి ఈ మే రకు ప్రకటన రావచ్చని పేర్కొన్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పీఆర్, కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. పంచాయతీ ఎన్నికలు జరపాలని ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్నదని సీఎం తెలుపగా, ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసి ఉంచామని అధికారులు చెప్పినట్టు సమాచారం. బ్యాలెట్ పేపర్లు సైతం ముద్రించి సిద్ధంగా ఉంచామని చెప్పినట్టు తెలిసింది. సీఎంతో భేటీ అనంతరం తొలిసారిగా కమిషనర్ - మిగతా3లో

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



### సీఎం నారా చంద్రబాబునాయుడుకు
## వీడ్కోలు పలికిన టిడిపి నాయకులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 26:** కుప్పంలో నూతన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం ముగించుకొని సోమవారం రోజు బయలు దేరిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిర త్నం, డాక్టర్ సురేష్ బాబు గత మూడు రోజుల కార్యక్రమాలను విజయవంతం చేసిన కుప్పం ప్రజలకి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు.

### శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం
## "భూదానము"నకు విరాళం



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:** కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ దేవ స్థానం "భూదానము"నకు 1,05,000 రూపాయలతో 14 చదరపు అడుగులు "భూదానం" ఇచ్చినవారు శ్రీమతిమమతా ప్రియదర్శిని పి. గోపీనాథ్ (రాష్ట్ర టిడిపి పార్టీ కార్యదర్శి) ఫ్యామిలీ, కుప్పం వారు చెల్లించినారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ.. చైర్మన్ బి.ఎం.కె రవిచంద్రబాబు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని సన్మానించిన తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:** శ్రీకాళహస్తి తుడాచైర్మన్గా నూతన బాధ్యతలు స్వీకరించిన డాలర్స్ దివాకర్ రెడ్డిని డాలర్స్ దివాకర్ రెడ్డిని టిడిపి తిరు పతి పార్లమెంట్ సెక్రటరీ తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి ఆయ న స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిదుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కుప్పంలో జరిగిన గంగమ్మ జాతరలో తమ వంతు కృషి చేసి విధులు నిర్వర్తించిన ఎన్ సీ సి క్యాడేట్ లను సర్టిఫికెట్లు ఇచ్చి అభినందించిన చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:** చిత్తూరు జిల్లా కుప్పంలో మే నెల 19 నుండి 21వ తేదీ వరకు ఘనంగా నిర్వహించిన గంగమ్మ జాతరలో భద్రతా ఏర్పాట్లలో భాగంగా తమవంతు కృషిని చూపిన ఎన్సీసీ క్యాడెట్లను జిల్లా ఎస్పీ సోమవారం రోజు కుప్పం డి.ఎస్పీ కార్యా లయంలో ప్రత్యేకంగా అభినందించారు. తమ విధులను క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా వారిని సర్టిఫి కెట్లతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ మాట్లాడు తూ.. ప్రతి ఏటా లక్షలాది భక్తులు హాజరయ్యే ఈ గంగమ్మ జాతరలో పౌరుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,అవగాహన కల్పన, క్రమశిక్షణ పాటించే విధంగా ఎన్సీసీ క్యాడెట్లు పని చేశారు. ఈ కార్యక్రమానికి పోలీసు శాఖతో పాటు ఎన్సీసీ క్యాడెట్లు తమ సేవలు అందించడంద్వారా జాతరవిజయవంతం కావడానికి తోడ్పడ్డారు. ఎన్సీసీ క్యాడెట్ల సేవలు ఎంతో అభినందనీయం, మీ అందరి నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పోలీసు విభాగానికి సైతం ప్రేరణగా నిలు స్తోంది" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం డి.ఎస్పీ పార్థసారథి,కుప్పం అర్బ న్ సి.ఐ. శంకరయ్య,కుప్పం రూరల్ సీ.ఐ.మల్లేష్ యాదవ్, ఎస్. ఐ.లు, ఎన్ సీ సి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే మైనారిటీల అభివృద్ధి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 26:** శ్రీకాళహస్తి మైనారిటీల అభివృద్ధి ఒక తెలుగుదేశం పార్టీలోనే జరుగుతుంద ని రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వా కార్యదర్శి షాకీర్ అలీ తెలిపారు. గత ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమ పథకాలు అన్ని నిర్వాయమైనయని. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవ్వడమే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, మైనారిటీ అభి వృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ పేదల కొరకు సబ్సిడీలోన్స్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. అనేక వ్యాపారస్తులు ఈ మైనారి టీలోను మీ సచివాలయాలు, ఈ సేవ సెంటర్ల దగ్గరికి వెళ్లి అప్లై చేసుకోవాల్సిందిగా ఆన్లైన్లో "రెండు రోజుల్లో మైనారిటీ సబ్సిడీ లోన్స్ ముగిస్తాయని వెంటనే శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ సోదరులు ఈ సబ్సిడీ లోన్స్ సద్వినియోగం చేసుకో వాల్సిందిగా వీలైనంతమంది ముస్లిం వ్యాపారస్తులు పేదలు ఈ సబ్సిడీ లోన్స్ అప్లై చేసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపినారు. మీ సచివాలయాలు, ఈ సేవా సెంటర్లదగ్గరకు వెళ్లి క్యాస్ట్ సర్టిఫికెట్ అవస రం లేకుండా ఆన్లైన్లో రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో ఆన్లైన్లో అప్లై చేయాల్సిందిగా మైనారిటీ వెల్ఫేర్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మహానాడును జయప్రదం చేద్దాం రండి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ప్రారంభమై, తెలుగుజాతి ఐక్యతకు నిదర్శనంగానిలిచే మహానాడును జయప్రదం చేద్దాంరండి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, డా.జి.దశర ధాచారి సంయుక్తంగా పిలుపునిచ్చారు. వైయస్సార్ కడప జిల్లా కేంద్రానికి దగ్గరలో గల సువిశాల ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ నేటి నుండి వరుసగా మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు లక్షలాదిగా తరలివ చ్చి, తెలుగుజాతి ఐక్యతను ప్రపంచానికి మరోసారి తెలియజేస్తూ మహానాడును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడప జిల్లాలో మహానాడు నిర్వహిస్తున్న వేళ వైయస్సార్ జిల్లా పేరును వైయస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం శుభపరిణా మం అని హర్షం వ్యక్తం చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవ సంరక్షణ, తెలుగుజాతి సుస్థిర అభివృద్ధి సాధనే లక్ష్యంగా చేసు కొని నాడు అన్న యన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన ప్పటి నుండి నేటి వరకు మహానాడు కార్యక్రమం తెలుగుజాతి ఐక్యతకు, తెలుగోడి దమ్ము–ధైర్యానికి ప్రతీకగా నిలుస్తున్నదని తెలిపారు. అటు భారతదేశంలోనే కాకుండా, ఇటు ఉభయ తెలుగు రాష్ట్రాలలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను మహా నాడు వేదికపై చర్చించి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల కు రాజకీయ పరమైన దిశానిర్దేశం చేయడం ప్రధాన ఘట్టం అని పేర్కొన్నారు. అలాగే, జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యలతో అతలా కుతలం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడానికి తీసుకోవలసిన చర్యలను మహానాడు వేదికలో తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. కడప గడపలో 3 రోజుల పాటు జరగనున్న మహానాడు కార్యక్రమానికి లక్షలాదిగా తరలివస్తున్న తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, ప్రజలందరికీ తగిన వసతులు కల్పించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యద ర్శులు డా.జి.దశరధాచారి, గాలి చలపతి నాయుడు, వన్నియ కుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తొట్టంబేడు మండలం అధ్య క్షుడు గాలి మురళి నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు,తిరుపతి పార్లమెంటు నాయకులు పేట బాలాజీ రెడ్డి,శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముని రాజా యాదవ్, యం.యస్. రెడ్డి, వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడి యా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసిటీని సందర్శించిన థాయిలాండ్ కాన్సుల్ జనరల్
## పెట్టుబడి అవకాశాల పరిశీలన



**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 26:** చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ సోమవారం శ్రీసిటీని సందర్శిం చారు. తన భార్య నరఫాన్ అరిబార్గ్,కాన్సుల్ పిన్ పాంగ్ చౌవాచాటాతో కలసి రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భం గా శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ శ్రీసిటీలోని థాయిలాండ్ పరిశ్రమ రాక్‌వర్త్ స్థాపన, ప్రస్థా నాన్ని కాన్సుల్ జనరల్ బృందం దృష్టికి తెచ్చారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, అంతర్జాతీయ మౌళిక సదుపాయాలు,పారిశ్రామిక అనుకూల వాతావరణం వ్యాపార ప్రయోజనాలను వారికి వివరించారు. అలాగే రాష్ట్ర పారి శ్రామిక విధానం, తద్వారా నిర్మితమవుతున్న బలమైన తయారీ పర్యావరణవ్య వస్థ గురించి కూడా వివరించారు. థాయి లాండ్ వ్యాపార ప్రతినిధులు శ్రీసిటీ లోని వ్యాపార అవకాశాలను వీక్షిం చేలా చొరవ చూపాలని కాన్సుల్ జనరల్‌ను కోరారు. భారత్– థాయ్ లాండ్ వ్యాపార సంబం ధాలను పెంపొందించడంలో ఈ సందర్శన కీలక పాత్ర పోషిస్తుందన్న శ్రీసిటీ మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దేశంలో మరిన్ని థాయ్ కంపెనీల రాకకు ఇది దోహద పడు తుందని తన ప్రకటన లో ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోని బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు ప్రతిబింబంగా శ్రీసిటీని అభివర్ణించిన ఆయన, రెండు దేశాల మధ్య ఆర్థిక భాగ స్వామ్యాన్ని మరింతగా పెంచడంలోశ్రీసిటీ అర్థవంతమైన పాత్ర పోషిస్తుందన్నారు. శ్రీసిటీ వేగవంత మైన అభివృద్ధి, ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలను అభినం దించిన అరిబార్గ్, దీనిని ప్రపంచ పెట్టు బడులకు అనువైన అభివృద్ధి కేంద్రంగా వ్యాఖ్యానించారు. ఇక్కడ నెలకొన్న పెట్టుబడిదారుల అనుకూల వాతావరణం థాయ్ పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకర్షిస్తాయ ని అభిప్రాయ పడ్డారు. భారతదేశంలో అవకాశాల ను అన్వేషిస్తున్న థాయ్ వ్యాపార వేత్తలకు తప్పక శ్రీసిటీని సిఫార్సు చేస్తానని పేర్కొన్నారు.మొదటి రోజు పర్యటనలో శ్రీసిటీ అధికారులతో చర్చలు, పారిశ్రా మికవాడ పరిసరాల వీక్షణతో పాటు స్థానిక రాక్‌వర్త్, మొండెలౌజ్ పరిశ్రమ లను ఆయన సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతోను సమావేశమయ్యారు. రెండవ రోజు పర్యటనలో బ్లూస్టార్,మురుగప్ప గ్రూప్ కంపెనీలను ఆయన సందర్శించనున్నారు.

## మహానాడుకు తరలిరండి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 26:** కడపలో ఈ నెల 27,28,29 తేదీలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని ఆ పార్టీ పలమనేరు పట్టణ అధ్యక్షులు ఆర్ బి సి కుట్టీ పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మహానాడు కార్యక్రమ సన్నద్ధం పై ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహా నాడును నిర్వహించేందుకు ఏర్పాట్లుజరు గుతున్నాయన్నారు. పార్టీ ఆవిర్భావం తరువాత మొద టగా కడప వేదికగా జరిగే ఈ మహానాడుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయనందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న మహానాడుకు సుమారు 5 లక్షల మంది రానున్నరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడును ఏటాప్రతిష్టాత్మ కంగా నిర్వహించడం తెలుగు దేశంపార్టీకి, పార్టీ శ్రేణులకు గర్వకారణంగా నిలుస్తోందని అయితే ఈ మహానాడును కనివిని ఎరుగని విధంగా నిర్వహించాలని నిర్ణయించదమైందన్నారు. మహానాడును జయప్రదం చేయడ మే మనందరి లక్ష్య మని కాబట్టి ప్రతి ఒక్కరు ఈ మహానాడు పండుగకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారుఈ సమావేశంలో పలమనేరు ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, నాయకులు బ్రహ్మయ్య, ఖాజాపిర్, నాగరాజు, చాంద్ బాషా, కృష్ణమూర్తి, మదన్, బీఆర్ఫి కుమార్, మాబాషా, సురేష్, భాస్కర్ యాదవ్ తదితరులున్నారు.

### మహానాడుకు వెళ్తూ
## కార్యకర్త కొట్టుకెళ్లి టీతాగిన లోకేష్!
### అభిమాన నేత కదిలిరావడంతో చెంగాచారి భావోద్వేగం





**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 26:** కుప్పంనియోజకవర్గం శాంతిపురానికి చెందిన చెంగాచారి సాధారణ టిడిపి కార్యకర్త. గృహ ప్రవేశం నిమిత్తం కుప్పం వచ్చి గత రెండు రోజులుగా బిజీబీజీగా ఉన్న రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిశాడు. చెంగాచారి బాగోగులను వాకబుచేసిన లోకేష్ మాటల్లో ఏం చేస్తుంటావని అడి గాడు.తాను తెలుగుదేశం పార్టీ వీరాభి మానినని, శాంతిపురం లో టీకొట్టు నడపు తూ జీవనం సాగిస్తున్నానని చెప్పాడు. కుప్పం నుంచి కడప మహానాడుకు బయ లుదేరిన యువనేత లోకేష్ సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా టీకొట్టు వద్దకు వెళ్లాడు. అన్నా. చాలా దూరం వెళ్లాలి. టీ ఇస్తావా అని అడిగాడు. చెంగాచారికి కొద్ది సేపు నోటమాట రాలేదు. తమ అభిమాన నేత నేరుగా తమ కొట్టుకురా వడంతో సంభ్రమాశ్చర్యానికి లోనయ్యాడు.యువ నేత లోకేష్‌కు టీ గ్లాసు అందించాడు. వ్యాపారం ఎలా ఉందని అడగ్గా చెంగా చారి స్పందిస్తూ... సర్ నేను 1994 నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటున్నా. చంద్ర బాబు గారంటే అభిమానం. నేను టిడిపికి చెందిన వాడినన్న కోపంతో గత అయిదేళ్లుగా నా టీ అంగడిని మూయించేశారు. గత ఏడాది జూన్ 12న చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేశాక 17వతేదీ మళ్లీ టీకొట్టు ప్రారంభించా. నాకు ఇద్దరు ఆడబిడ్డలు, ఒకబిడ్డకు పెళ్ల యింది. మరో కూతురికి పెళ్లి చేయాలి. మీరు మా అంగడికి రావడం నమ్మలేకపోతున్నా చిన్న య్యా అంటూ భావోద్వేగానికి గురయ్యాడు. చెంగాచారి భుజంతట్టిన యువ నేత లోకేష్,ఇప్పుడు నువ్వుఎవరికీ భయ పడాల్సిన పనిలేదు. నీ వెంట నేనున్నా, ఏ అవసరమొచ్చినా నాకు ఫోన్ చెయ్యి అని చెప్పి ముందుకు సాగారు. కార్యకర్తకు యువనేత లోకేష్ ఎంతటి ప్రాధాన్యత నిస్తారనడానికి ఇదొక మచ్చుతునక. లోకేష్ వెంట ప్రభుత్వ విప్ కంచర్లశ్రీకాంత్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్ సురేష్, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ స్థానిక తెలుగుదేశం నాయకులు చంద్ర ఆర్ఎస్, మనీ, పివి నాగరాజు, ఈ రమేష్ మరియు మండల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో వరంగల్ విజయవంతం చేయండి.
## గండికోట వెంకటేష్



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:** అన్నమయ్యజిల్లా పీలేరు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం అన్నమయ్య జిల్లా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు, పీలేరు నియోజకవర్గం ఎంఎస్పీ ఇన్చార్జి గండికోట వెంకటే శ్ ఆధ్వర్యంలో పీలేరు మార్కెట్ యార్డ్ నందు పీలేరు నియోజకవర్గంలోని ఎం ఎస్పీ ఎంఆర్పి ఎస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడు తూ మాదిగ, మాదిగల ఉపకులాల ఉజ్వల భవిష్యత్ కై..30 సంవత్సరాల నిరంతర అలు పెరుగని పోరాటం చేసి. మాదిగల ఉనికిని, అస్థిత్వాన్ని ఆత్మగౌరవాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చిన మాదిగల ఆరాధ్య దైవం.మహాజన నేత మందకృష్ణ మాదిగ ఈ నెల 27 న భారతదేశ అత్యు న్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డును స్వీకరించి ఈ నెల 31న వరంగల్ కేంద్రా నికి అడిగిడుతున్న సందర్భంగా,పీలేరు నియోజకవర్గం ఆరు మండలాల, అన్న మయ్య జిల్లాలోని ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, అనుబంధసంఘాలనాయకులు, కార్యకర్తలు,సామాజిక వాదులు వేలాది మంది వరంగల్‌కి చేరుకొని మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు దొడ్డి వెంకటా చలపతి, ఈపురి వెంకటరమణ,బండ్ల వంక పివి రమణ,గండికోట హుస్సేన్ అయ్య, యువనాయకులు నరసింహ, రాము,గంగాధర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం
## "భూదానమునకు"విరాళం





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:** కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం "భూదానమునకు" 42,000 రూపాయలతో 5.6 చద రపు అడుగులు "భూదానం" ఇచ్చినవారు. బి.ఆర్.డి మిత్ర మండలి కుప్పం వారు చెల్లించినారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ సుఖ సంతోషాలతో జీవించా లని చైర్మన్ బి.ఎం.కె. రవిచంద్రబాబు, మరియు బోర్డు సభ్యులు

# సర్వం సిద్ధం

# నేటి నుంచి 'మహానాడు'

**(మహానాడు ప్రాంగణం కడప) :** టిడిపి మహానాడుకు సర్వం సిద్ధమైంది. మూడు రోజులపాటు కడప జిల్లాలోని పబ్బాపురం వద్ద ఈ కార్యక్రమం జరగనుంది. మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రతినిధుల నమోదుతో కార్యక్రమం ప్రారంభం కానుంది. మొత్తం 150 ఎకరాల్లో ప్రాంగణం ఉంది. మొత్తం 450 మంది ప్రతినిధులు కూర్చునేలా వేదికను సిద్ధం చేశారు. 24 తీర్మానాలను సభలో ప్రవేశపెట్టనున్నారు. వీటిల్లో రాష్ట్రానికి చెందిన 14, తెలంగాణకు చెందిన అంశాలు 5, ఉమ్మడి తీర్మానాలు 4 చొప్పున ఉన్నాయి. ముఖ్యంగా కూటమి పాలనకు సంబంధించిన అంశాలపైనే తీర్మానాలు ప్రముఖంగా ఉన్నాయి.

తొలిరోజు పార్టీ సంస్థాగత నిర్మాణం, సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతలు దిశానిర్దేశం చేయనున్నారు. అదేరోజు అధ్యక్షుడి ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. రెండోరోజు పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. మూడో రోజు భారీ బహిరంగ సభ జరగనుంది. టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో పాటు పార్టీ ముఖ్య నేతలు సోమవారం ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. మహానాడులో చర్చించాల్సిన అంశాలు, తీర్మానాలపై చంద్రబాబు మహానాడు ప్రాంగణం వద్దే పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు.



**వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్?**

టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఎన్నుకునే అవకాశం ఉంది. ఇప్పటికే లోకేష్‌కు పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీలో ఎప్పటి నుంచో చర్చ నడుస్తుంది. ఈ మహానాడు వేదికగా లోకేష్‌కు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని నేతలు చెబుతున్నారు. అధినాయకుడి ఎన్నిక రోజే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

**ఆటంకం కలిగించిన వర్షం**

మహానాడు ఏర్పాట్లకు వర్షం ఆటంకంగా నిలిచింది. కొన్నిచోట్ల ఏర్పాట్లకు ఆటంకం కలిగింది. సోమవారం ఉదయం నుంచి వర్షం ఉండటంతో మహానాడు ప్రాంగణం బురదగా మారింది. ఈదారుగాలులు రావడంతో ఫ్లెక్సీలు కూడా కొన్నిచోట్ల కూలిపోయాయి. దీంతో మరలా వాటిని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది

# టాలీవుడ్ పెద్దలు రాజకీయం

**హైదరాబాద్ :** టాలీవుడ్ పెద్దల తీరుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తికి గురయ్యారు. గత ప్రభుత్వం ఎంత వేధించినా.. ప్రస్తుత ప్రభుత్వం టాలీవుడ్ సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా ఉంది. ఎలాంటి ప్రతిపాదన వచ్చినా అంగీకారం తెలియచేస్తోంది. అయినప్పటికీ టాలీవుడ్ ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదమవుతోంది. సినీ పరిశ్రమ వైపు నుంచి కుట్రలు చేయడానికి కూడా వెనుకాడటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం సినీ పరిశ్రమను చూసే విధానం కూడా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీనంతటికి కారణం సినీ పరిశ్రమ పెద్దలే. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో టాలీవుడ్ చాలా సమస్యలు ఎదుర్కొంది. మినిమం టిక్కెట్ రేటును పది రూపాయలుగా ఖరారు చేశారు. అక్కడి నుంచి మెగాస్టార్ చిరంజీవి చేతులు జోడించి జగన్ ను వేడుకునే వీడియో విడుదల చేయడం వరకూ టాలీవుడ్ అనేక అవమానాలు ఎదుర్కొంది. టిక్కెట్ రేట్లు పెంచాలంటే.. హీరోలు వచ్చి వ్యక్తిగతంగా కలిసి దండాలు పెట్టుకుని వెళ్లాల్సిన అవసరం ఉండేదన్న విమర్శలు వచ్చాయి. చివరికి టిక్కెట్ రేట్లను పెంచడానికి అనేక షరతులు పెట్టారు. వ్యక్తిగతంగా వచ్చి కలిస్తేనే టిక్కెట్ రేట్లు పెంచుకోవడానికి జీవోలు వచ్చేవి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తోంది. ఇండస్ట్రీ గుర్తింపు ఇస్తామని కూడా ప్రభుత్వం టాలీవుడ్ పెద్దలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొంత మంది టాలీవుడ్ పెద్దలు పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. అప్పటి నుంచి సినీ పరిశ్రమకు సంబంధించి ఎలాంటి అవసరాన్ని అయినా ప్రభుత్వం పరిష్కరిస్తోంది. టిక్కెట్ రేట్ల పెంపుదల జీవోలు ఇస్తోంది. షూటింగ్‌లకు అనుమతుల విషయంలో ఆలస్యం కావడం లేదు. స్వయంగా టాలీవుడ్ అగ్రహీరో డిప్యూటీ సీఎంగా ఉండటంతో సమస్యలు ఉండవనుకున్నారు. కానీ ఇప్పుడు కొంత మంది డిప్యూటీ సీఎం సినిమానే టార్గెట్ చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. థియేటర్లు యజమానుల చేతుల్లో లేవు. నలుగురు చేతుల్లోనే ఉన్నాయి. ఇప్పుడు ఆ నలుగురు కలిసి థియేటర్లు మూసేద్దామని ప్లాన్ చేశారు. అది కూడా పవన్ సినిమా ఎదురుగా ఉన్న సమయంలో. దీంతో కుట్రలేమిటో అర్థమైపోయింది. టాలీవుడ్ మీద గత ప్రభుత్వం కుట్రలు చేస్తోంటే.. ఈ ప్రభుత్వంపై టాలీవుడ్ పెద్దలే కుట్రలు చేస్తున్నారన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై స్పష్టమైన అవగాహన ఉండటంతో పవన్ కల్యాణ్ కూడా అసహనానికి గురవుతున్నారని అంటున్నారు. అందుకే తమకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనుకున్నారని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు. థియేటర్ల విషయంలో చర్యలకు పవన్ సిద్ధమయ్యారు. ఇప్పటి వరకూ టాలీవుడ్ పెద్దలంతా కలిసి చంద్రబాబును కలవకపోవడంతో వారి ఇంటెన్షన్ ఏమిటో తెలిసిపోతుందని అంటున్నారు. ఏపీ ప్రభుత్వం పట్ల సినిమా పెద్దలు వ్యవహరిస్తున్న తీరు చూసిన తర్వాత చాలా మంది.. జగన్ లా ఉంటేనే సినిమవాళ్లకు తిక్క కుదురుతుదని మంచిగా ఉంటే ఇలాగే రాజకీయ కుట్రల్లో భాగమవుతూంటారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ మొత్తం నలుగురి చేతుల్లో ఉందని..వారంతా కలిసి ఈ పనులు చేస్తున్నారని అంటున్నారు. టాలీవుడ్ నిర్మాతలు అడిగినట్టు టికెట్ రేట్స్ పెంచుతూ... అడిగినన్ని షోలకు అనుమతులు ఇవ్వడంలో పవన్ కళ్యాణ్ ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా ముందుకు వెళుతుంటే... ఆయన సినిమా విడుదల సమయంలో అడ్డంకులు సృష్టించడం పట్ల ఘాటుగా స్పందించారు. టాలీవుడ్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను స్వీకరించినట్టు తెలిపారు. అలాగే, థాంక్స్ చెప్పారు. ఇప్పటినుంచి వ్యక్తిగత హోదాలో వచ్చే టాలీవుడ్ నిర్మాతలను కలిసేది లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎటువంటి చర్చలకు తావు లేదని స్పష్టం చేశారు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తామని వివరించారు. సినిమా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ తీసుకు రావాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అయ్యారు. థియేటర్ల ఆదాయం, వాటి వసతుల మీద నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక గ్రూపుగా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతో పాటు ప్రేక్షకులు పెడుతున్న టికెట్ రేటు, అందుకు పొందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాలను సంబంధిత అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే చర్చించారు" అని ఏపీ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. థియేటర్లు లీజుకు తీసుకున్న వ్యక్తుల నుంచి పన్ను సక్రమంగా వస్తుందా? లేదా? టికెట్ రేట్స్ పెంచినప్పుడు అందుకు తగ్గట్టుగా పన్ను కట్టారా? లేదా? అనేది చూడమని ఆదేశించారు. పార్కింగ్ ఫీజ్ నుంచి పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ వరకు ఎక్కువ రేటుకు అమ్మడం పట్ల అధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# ఆ నలుగురిపైనే చర్చ అంతా

**హైదరాబాద్ :** తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రొడ్యూస్ చేయడం నుంచి ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ వరకు అన్ని రంగాల్లో ఉన్న నిర్మాతలు కొందరు ఉన్నారు. అయితే... సురేష్ బాబు, అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ – ఈ నలుగురు మిగతా నిర్మాతలకు చాలా అందనంత ఎత్తులో ఉన్నారు. సురేష్ బాబు చేతిలో రామానాయుడు స్టూడియో ఉంది. ఫిల్మ్ షూటింగ్స్ అండ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ అందులో చేసుకోవచ్చు. 'మిస్ ఇండియా' సినిమాలో కీర్తీ సురేష్ రెస్టారెంట్ పెడతారు కదా... అమెరికాలో! ఆ సెట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో వేశారు. 'టాక్సీవాలా'లో విజయ్ దేవరకొండ గ్యారేజ్ సెట్ కూడా సేమ్ ప్లేస్‌లో వేశారు. ఎన్నో సినిమాల్లో బస్ స్టాప్ సీన్స్ రామానాయుడులో తీశారు. అక్కడ ప్రివ్యూ థియేటర్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ చేసుకోవడానికి అవసరమైన సరంజామా ఉంది. సురేష్ బాబు దగ్గర డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థతో పాటు లీజుకు తీసుకున్న థియేటర్లు ఉన్నాయి. ఏషియన్ సునీల్ విషయానికి వస్తే... మహేష్ బాబు (ఏఎంబీ), అల్లు అర్జున్ (ఏఏఏ) వంటి స్టార్ హీరోల భాగస్వామ్యంతో మల్టీప్లెక్స్‌లు స్టార్ట్ చేశారు. రవితేజతో వనస్థలిపురంలో ఒక మల్టీప్లెక్స్ కడుతున్నారు. మరికొంత మంది హీరోలతో అటువంటి వెంచర్స్ (మల్టీప్లెక్స్)లు ప్లాన్ చేశారు. ఎగ్జిబిషన్ సెక్టార్‌లో ఏషియన్‌కు బలమైన వ్యవస్థ ఉంది. గతంలో తెర వెనుక ఉన్న ఏషియన్ సునీల్, కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలోనూ అడుగు పెట్టారు. నాగచైతన్యతో 'లవ్ స్టోరీ', నాగార్జునతో 'ది ఘోస్ట్' తీశారు. ఇప్పుడు ధనుష్ - నాగార్జునల 'కుబేర' తీస్తున్నారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, అగ్ర నిర్మాత 'దిల్' రాజు గురించి చెప్పాల్సిన అవసరం లేదు... భారీ బడ్జెట్ ఫిలిమ్స్ నుంచి కాన్సెప్ట్ ఢ కంటెంట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ వరకు అన్నీ చేస్తున్నారు. ఇద్దరికీ డిస్ట్రిబ్యూషన్‌లో బలమైన నెట్వర్క్ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోలెడు థియేటర్లు వాళ్ళ చేతుల్లో ఉన్నాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో 'ఆ నలుగురు' అంటే వినిపించేది వీళ్ళ పేర్లే. గతంలో నట్టి కుమార్ వంటి నిర్మాతలు 'ఆ నలుగురూ' థియేటర్లను తమ గుప్పెట్లో పెట్టుకుని చిన్న సినిమాలకు ఇవ్వడం లేదని ఆరోపణలు చేసిన రోజులు ఉన్నాయి. అయితే చిన్న సినిమాలకు థియేటర్లు ఇచ్చినా ప్రేక్షకులు రావడం లేదని అగ్ర నిర్మాతలు చెబితే సమంజసం అనిపించింది కనుక ఎక్కువ విమర్శలు రాలేదు. నట్టి కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం కలగలేదు. ఇప్పుడు ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమా విడుదలకు అడ్డుపడుతున్నారనే ప్రచారం మొదలైంది. దాంతో ఇప్పుడు ఈ వ్యవహారం వేడెక్కింది. డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో 'దిల్' రాజు, అల్లు అరవింద్, ఏషియన్ సునీల్, సురేష్ బాబు కొన్నేళ్లుగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. వాళ్ళ దగ్గర ఎక్కువ థియేటర్లు ఉన్నాయి. సొంతంగా కట్టుకున్నవి కొన్ని అయితే... లీజుకు తీసుకుని మెయింటైన్ చేస్తున్నవి మరికొన్ని. గతంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉండేది. కానీ, ఇప్పుడు సురేష్ బాబు - ఏషియన్ సునీల్ కలిసి సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. దిల్ రాజు ఒక్కోసారి వీళ్ళతో కలిసి సినిమాలు కొని విడుదల చేస్తారు. మెజారిటీ తమిళ్ డబ్బింగ్ సినిమాలు రిలీజ్ చేసేది వీళ్ళే. అల్లు అరవింద్ కూడా కొన్ని సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. 'కాంతార'ను తెలుగులో విడుదల చేసింది ఆయనే. 'బేబీ', 'పొలిమేర 2' వంటి సినిమాల విడుదల వెనుక ఉన్నది ఆయన గీతా ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్. ప్రొడ్యూస్ చేసినవి కావచ్చు... డిస్ట్రిబ్యూట్ చేసేవి కావచ్చు... తమ తమ సినిమాలు థియేటర్లలోకి వచ్చేటప్పుడు ఒక విధంగా, తమ సినిమాలు లేనప్పుడు మరో విధంగా 'ఆ నలుగురు' వ్యవహరిస్తారని పేరుంది. ఏషియన్ సునీల్ ప్రొ డ్యూస్ చేస్తున్న 'కుబేర' జూన్ 20న విడుదలకు సిద్ధమైనా... ఆ సినిమాను పక్కన పెడితే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో తమకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం కోసం మిగతా మిత్రులతో కలిసి థియేటర్స్ బంద్ వ్యవహారాన్ని ముందుకు తెచ్చారని ఇండస్ట్రీలో గుసగుస. 'ఆ నలుగురు' వీళ్ళేనని ఎవరూ పైకి చెప్పరని, అది అందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్ అని ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇప్పుడు ఏకంగా ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి నుంచి 'పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు విడుదలకు ముందు థియేటర్లు బంద్ చేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారని వార్తలు వస్తున్నా యి' అంటూ స్టేట్మెంట్ రావడం గమనార్హం. మరి పవన్ క్యాంపు పేర్కొంటున్న 'ఆ నలుగురు' వీళ్లేనా? కాదా? అనేది తెలియాల్సి ఉంది.

## సీఎం చంద్రబాబు ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో పెరిగిన వేగం

-మొదటిపేజీ తరువాయి

20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తామని జీపీఐ, ఐటీసీ ప్రకటించింది. 30 మిలియన్ కేజీల వరకు పొగాకు కొనుగోలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రైతుల వద్దనున్న స్టాకు వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు సర్వే చేసి నమోదు చేయడానికి ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది.

పొగాకు అమ్మకాలను సమీక్షించేందుకు కంట్రోల్ రూమ్ నెంబర్‌ను 0863-2358531 ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొనుగోలుపై అన్ని పొగాకు కంపెనీలకు ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు. కొనుగోళ్లపై ప్రతి రెండు రోజులకు ఒకసారి తనకు నివేదించాలని అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి కొనుగోళ్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. క్వింటాల్‌కు రూ.12 వేల ధర తగ్గకుండా వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలని అన్నారు. సీఎం ఆదేశాలు అమలయ్యేలా చూసేందుకు కొనుగోళ్లపై 14 పొగాకు కంపెనీల ప్రతినిధులతో ఇవాళ(సోమవారం) వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించారు..

## కొత్త పార్టీ ఖాయమా?

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎల్కతుర్తిలో గత నెల 27న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన స్పందన, తన తండ్రి కేసీఆర్ ప్రసంగం తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ పార్టీలో కలకలం రేపిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ కవిత లేఖ, ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. అయితే, కవిత వ్యాఖ్యలపై పార్టీ అధినేత కేసీఆర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ప్రచారం జరిగింది. 'కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు'ఉన్నాయంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ పరోక్ష వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు నిన్న(ఆదివారం) ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లిన కేటీఆర్.. తన తండ్రి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కవిత లేఖపై చర్చ జరిగినట్లు సమాచారం. కవిత లేఖ నేపథ్యంలో ఇద్దరి భేటీపై ఆసక్తి నెలకొంది. పార్టీలో అంతర్గతంగా మాట్లాడుకోవాల్సిన అంశాలను బహిరంగపరిచి క్యాడర్‌ను గందరగోళానికి గురి చేశారని కేసీఆర్‌కు కేటీఆర్ వివరించినట్టు సమాచారం.

## ఈ 2న పంచాయతీ ఎన్నికలపై ప్రకటన

-మొదటిపేజీ తరువాయి

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇతర ముఖ్య అధికారులతో మాట్లాడినట్టు అధికారవర్గాలు సైతం వెల్లడించాయి. ఏ సమయంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని, సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపాయి.

**ఆలస్యమైతే మరింత నష్టం?**

రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది. కేంద్రం, 15వ ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి 15 నెలలు దాటింది. అయినా, ఎన్నికలు నిర్వహించక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇంకా ఆలస్యమైతే మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పెద్దలకు ఫీడ్‌బ్యాక్ అందింది. ఫలితాలు ఎలా వచ్చినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ పెద్దల వద్ద మొర పెట్టుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు తమ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్తారని, తమపై కాస్త ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు. వెంటనే ఎన్నికలకు వెళ్లాలని కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి కూడా తీసుకొస్తున్నట్టు తెలిసింది. సన్నబియ్యం, రేషన్‌కార్డుల పంపిణీ, యువవికాసం వంటి పథకాల అమలు అంశం కలిసి వస్తుందని కూడా హస్తం నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం డిప్యూటీ సీఎం పలు సూచనలు ఇచ్చారు.

## కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. "రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. 24 గంటల క్రితమే ప్రధాని సహా భాజపా అగ్రనేతలను రేవంత్ కలిశారు. ఇవాళ నాకు ఏసీబీ నుంచి నోటీసులు వచ్చాయి. మనీలాండరింగ్‌లో రేవంత్ ప్రమేయంపై భాజపా నుంచి ఒక్క మాట కూడా లేదు. రేవంత్‌రెడ్డి నాయకుడిగా, పాలకుడిగా విఫలమయ్యారు. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు ఆయన తెలిపారు.

**కేటీఆర్‌కు అండగా ఉంటాం: హరీశ్‌రావు**

ప్రతీకార రాజకీయాలు రేవంత్‌రెడ్డి అభద్రతా భావానికి స్పష్టమైన సంకేతాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కల్పిత కేసులు న్యాయస్థానాల్లో నిలవబోవని, ప్రజామోదాన్ని పొందవని చెప్పారు. కేటీఆర్‌కు అండగా నిలుస్తామని, సత్యమే గెలుస్తుందని తెలిపారు.

## పోలీసుల బరితెగింపు

## నిందితులపై అమానుష దాడి



**తెనాలి (గుంటూరు జిల్లా) :** ఖాకీ డ్రస్ వేసుకుని, చేతిలో లాఠీ పట్టుకుంటే ఏం చేసినా చెల్లుతుందనుకున్నారేమో తెనాలిలోని పోలీస్ అధికారులు బరితెగించారు. ఒక కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులపై నడిరోడ్డుపై అమానుష దాడికి దిగిన వీడియో సోమవారం వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో రోడ్డు మీద పోతున్న ప్రజలు ఎక్కడి వారు అక్కడ ఆగిపోయి పోలీసు దాడికి ప్రేక్షకులుగా మిగలడం కనిపిస్తుంది. అంతమంది చూస్తున్నారన్న వెరపు ఏ మాత్రం లేకుండా నిందితుల మోకాళ్ళ మీద బూటుకాలుతో ఒకరు ఎక్కి నిలబడితే మరోకరు లాఠీతో పాదాలను చితకబాదిన దృశ్యాలు వీడియోలో కనిపిస్తాయి. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే కన్నా చిరంజీవిపై జరిగిన దాడి ఘటనలో జాన్ విక్టర్, రాకేష్, బాబూలాల్ అనే ముగ్గురిని గత నెల 27న పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై వివిధ కేసులు, రౌడీషీట్లు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. తాజాగా ఆ నిందితులు ముగ్గురిని టూ టౌన్ సిఐ రాముల నాయక్, త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు నడిరోడ్డుమీద అరికాళ్లపై లాఠీలతో అమానుషంగా కొట్టిన వీడియో సోషల్‌మీడియాలో ప్రత్యక్షమైంది. ఓ నిందితుడు దెబ్బల తీవ్రతను తట్టుకోలేక కాళ్లు ముడుచుకోగా, సిఐ రాముల నాయక్ బూటు కాళ్లతో తొక్కి పట్టడం కాఠిన్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. దాడి సమయంలో యువకులు భోరున విలపిస్తూ ఆర్తనాదాలు పెట్టినా పోలీసులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. నిందితుల్లో ఇరువురు ఎస్‌సి సామాజిక తరగతికి, మరొకరు మైనార్టీలకు చెందిన వారు కావడం గమనార్హం. నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టు ముందు హాజరు పరిచి కఠిన శిక్షలు అమలయ్యేలా చూడాల్సిన పోలీసులు ఇలా బరితెగించి దాడికి దిగడం ఏమిటన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పైగా కానిస్టేబుల్‌పై దాడి ఘటనను మూడ్రోజులు పోలీసులు గోప్యంగా ఉంచడం, జిల్లా ఎస్పి సతీష్ కుమార్ పట్టణానికి వచ్చి దీనిపై రహస్యంగా విచారణ చేసిన అనంతరమే విషయం బయటకు రావడం, ఇప్పుడు నిందింతులపై ఇలా విరుచుకుపడటం చర్చనీయాంశంగా మారింది.

## చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు జరగనుంది

### కడపలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...



**చిత్తూరు (కడప), చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 26:**
చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహా నాడును నిర్వహించనున్నట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు తెలిపారు. కడప వేదికగా ఈ నెల 27,28,29 జరగనున్న మహానాడు ఏర్పా ట్లను సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు టీడీపీశ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడపలో జరిగే ఈ మహా నాడుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామా రావు జయంతిసందర్భంగా నిర్వహిస్తున్న మహానాడుకు గొప్ప చారిత్రక నేపథ్యం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడును ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం తెలుగుదేశం పార్టీకి, పార్టీ శ్రేణులకు గర్వ కారణంగా నిలుస్తోందని ఆయన తెలియ జేశారు. కడప గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా మహానాడును జయప్రదం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## శ్రీమల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 26:**
పులిచెర్లమండలం జాండ్రపేట శ్రీమల్లేశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశేషలం కరణలో భక్తులకు స్వామివారి దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయంస్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి, మహా మంగళ హారతి గావించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు, చక్రధరశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభ యదారులుగా ముప్పిరెడ్డిగారిపల్లి వాస్తవ్యులు జయచం ద్రారెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### పులిచెర్ల మండలం మార్పు పై

## ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇవ్వడం సమంజసం కాదు



**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26**
చిత్తూరుజిల్లా పులిచెం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో కలపాలని ప్రిలినరీ నోటిఫికేషన్ ఇవ్వడం సమంజసం కాదని మాజీ జెడ్పిటిసి టిడిపిసీనియర్ నాయకులు రామనాథం నాయుడు అన్నారు. పులిచెర్ల నుంచి సోమవారం రామనాథంనాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు చిత్తూరుకు తరలి జిల్లా ఉన్నత అధికారులకు పులిచెర్ల మండలాన్ని యధావిధిగా ఉంచాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామనాథం నాయుడు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు పులిచెర్ల మండలాన్ని చిత్తూరు జిల్లాలోని ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కుప్పంలోని నూతన నివాసంలో

# ప్రజలను కలుసుకున్న మంత్రి లోకేష్

### వివిధ సమస్యలపై వినతులు స్వీకరణ

### సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ

**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 26:**
కుప్పం ప్రజాదర్బార్ ద్వారా సామాన్యులకు అండగా నిలుస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటి సాయంత్రం చిత్తూరు జిల్లా కుప్పంలోని నూతన నివాసంలో ప్రజలను కలుసుకున్నారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి స్వయంగా వినతులు స్వీకరించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సమస్యల త్వరితగతిన పరిష్కారం కోసం కృషిచేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఒక్కరితో కలిసి ఫోటోలుదిగారు. ఈ





కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్ బాబు, గిరిధర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### నిత్యావసర సరుకుల పంపిణీలో

## నిబంధనలు పాటించాలి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 26:**
నిత్యవసరం సరుకులు పంపిణీలో నిబంధనలు పాటించాలని తహసిల్దార్ హనుమంతు అన్నారు. సోమవారం స్థానిక పరిపాలన భవనంలోని తహసిల్దార్ సాంబర్ నందు మండలంలోని స్థానం డీలర్లతో సమావేశం నిర్వహించారు. నిత్యావసర సరుకుల పంపిణీలో ఇప్పటివరకు ఉన్న ఎంవోయులను ప్రభుత్వం తొలగించి, ఆ బాధ్యతలు నేరుగా పాద పద్ధతిలోనే చౌక దుకాణాలు నిర్వహించు,కునేలా ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో డీలర్లు ప్రభుత్వ అనుబంధ నలు కచ్చితంగా పాటించాలన్నారు. వ్యత్యాసాలు ఉండరాదని చౌక గానం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ ఆదేశాలను క్రమం తప్పకుండా పాటించాలని వారికి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వీఆర్వోలు చౌకదుకాణం డీలర్లు పాల్గొన్నారు

### చిన్నారుల్లో వ్యాధుల నిర్మూలనకే

## మీజల్స్ రూబెల్లా టీకా



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:**
చిన్నపిల్లల్లో వ్యాధుల నిర్మూలనకు మీజల్స్ రూబెల్లా టీకా వేస్తున్నట్లు మండల వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. మండలంలోని చారాల సచివా లయ పరిధిలోని ఆరోగ్య కేంద్రంలో మీ జల్స్ రూబెల్లా టీకా వారోత్సవాలలో ఆయన పాల్గొన్నారు.వ్యాధులను నిర్మూ లించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. అందులో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పోలియో ధనుర్వాతం జబ్బుల నిర్మూలనకు ఒక బిడ్డకు ప్రభుత్వం ఉచితం గా రూ 40 వేలు విలువ చేయు టీకాలను ఖర్చు చేస్తుందన్నారు.ఈ టీకాల కార్యక్రమంలో ప్రతి చిన్నారులను భాగస్వాములు చేస్తు న్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉష ఆశ కార్యకర్త పాల్గొన్నారు

### శ్రీసత్యమ్మ తల్లిని దర్శించుకున్న

## శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 26:**
అన్నమయ్య జిల్లా పీలేరు వాల్మీకిపురం మండలం గండ బోయిన పల్లిలో స్వయంభుగా వెలసిన శ్రీసత్యమ్మతల్లి గంగజాతర ఘనంగా జరిగిందని, ఆలయ కమిటీ చైర్మ న్ పులి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం గండబోయినపల్లికి చేరుకోవడంతో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి శ్రీసత్యమ్మ తల్లిని దర్శించుకుని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీసత్యమ్మ తల్లిని వేడుకున్నారు.

# అతడు తెలివైన బౌలర్..

## స్పోర్ట్స్

ఐపీఎల్ 18వ సీజన్‌లో స్థాయికి తగ్గట్టు ఆడలేకపోయిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రికార్డు స్కోర్‌తో అలరించింది. హెన్రిచ్ క్లాసెన్ వీరోచిత సెంచరీతో చెలరేగగా.. నిరుడు ఫైనల్లో తమను ఓడించిన కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించిన కమిన్స్ సేన డిఫెండింగ్ ఛాంపియన్‌కు ఘోర పరాభవాన్ని కట్టబెట్టింది. అయితే.. యువ స్పిన్నర్ హర్ష్ దూబే సంచలన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యాట్రిక్ మిస్ అయిన ఈ కుర్రాడిపై హెడ్ కోచ్ డానియల్ వెటోరీ ప్రశంసల వర్షం కురిపించాడు. 'ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో హర్ష్ దూబే అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆలస్యంగా జట్టులోకి వచ్చినప్పటికీ ఈ కుర్రాడు తన నైపుణ్యంతో ఆకట్టుకున్నాడు. అతడి ప్రదర్శన పట్ల టీమ్ మేనేజ్‌మెంట్ అంతా సంతోషంగా ఉంది. దూబే చాలా తెలివైన బౌలర్. పరిస్థితులను చక్కగా అర్థం చేసుకుంటాడు. అంతుకు తగ్గట్టుగా తన బౌలింగ్‌ను మార్చుకుంటాడు. కానీ, మారోజుల్లో మేము అతడిలా చేయలేకపోయాం. గత మూడు మ్యాచుల్లో దూబే తన బౌలింగ్‌తో అందరి మెప్పు పొందాడు. వచ్చే ఐపీఎల్ సీజన్ కల్లా అతడు మరింత రాటుదేలుతాడు. భారత ఏ జట్టు, దేశవాళీ క్రికెట్.. రూపంలో ఈ లెగ్ స్పిన్నర్‌కు అపారమైన అవకాశాలున్నాయి. సో.. హర్ష్ బౌలర్‌గానే



కాకుండా బ్యాటర్‌గానూ మెరుగవుతాడని ఆశిస్తున్నా. అదే జరిగితే ఆరెంజ్ ఆర్మీకి అద్భుతమైన ఆల్‌రౌండర్ దొరికినట్టే' అని కోల్‌కతాపై విజయం అనంతరం వెటోరీ వాఖ్యానించాడు. కోల్‌కతాపైనే కాకుండా ఆర్సీబీతో మ్యాచ్‌లోనూ దూబే తెలివిగా విరాట్ కోహ్లీ ని బోల్తా కొట్టించాడు. అతడిని బ్యాక్‌వర్డ్ దిశగా ఆడేలా చేసి వికెట్ సాధించి.. హైదరాబాద్‌కు బిగ్ వికెట్ అందించాడు.

## 'క్వాలిఫయర్-1, ఫైనల్ ఆడే జట్లు ఇవే!



ఐపీఎల్-2025 ముగింపు దశకు వచ్చేసింది. గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌నకు అర్హత సాధించగా.. క్వాలిఫయర్-1 కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. లీగ్ దశ ముగిసే సరికి టాప్-2లో ఉన్న జట్లు ఈ పోరుకు అర్హత సాధిస్తాయన్న విషయం తెలిసిందే.

**ఆ రెండు మ్యాచ్‌ల ఫలితాలతో..**
సీజన్‌లో పద్నాలుగు మ్యాచ్‌లూ పూర్తి చేసుకున్న గుజరాత్.. తొమ్మిది గెలిచి 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. మిగిలిన మూడు జట్లకు లీగ్ దశలో ఒక్కో మ్యాచ్ మిగిలి ఉండగా.. ఓవరాల్‌గా సీజన్‌లో రెండు మిగిలి ఉన్నాయి. ఇందులో భాగంగా సోమవారం పంజాబ్ కింగ్స్- ముంబై ఇండియన్స్ తలపడనుండగా.. మంగళవారం నాటి పోరులో ఆర్సీబీ లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్ తర్వాత టాప్-2లో నిలిచి క్వాలిఫయర్-1 ఆడే జట్లు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచి ఎలిమినేటర్ మ్యాచ్ ఆడే జట్లు ఏవో తేలుతాయి. ఇక క్వాలిఫయర్-1లో ఓడిపోయిన జట్టు.. ఎలిమినేటర్ విజేతతో క్వాలిఫయర్-2లో తలపడుతుందన్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫయర్-1 విజేత టైటిల్ పోరుకు అర్హత సాధిస్తాయి.

**ఫైనల్ ఆడే జట్లు ఇవే**
ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా క్వాలిఫయర్-1, ఫైనల్లో తలపడే జట్లపై తన అంచనా తెలియజేశాడు. పంజాబ్ కింగ్స్‌పై ముంబై, లక్నోపై ఆర్సీబీ గెలిచి పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాలు ఆక్రమిస్తాయని జోస్యం చెప్పాడు. అదే విధంగా.. ఈ రెండు జట్లే ట్రోఫీ కోసం ఫైనల్లో తలపడతాయని అంచనా వేశాడు. ఈ మేరకు తన యూట్యూబ్ చానెల్‌లో మాట్లాడుతూ.. "ముంబై పంజాబ్‌పై గెలవాలని పట్టుదలగా ఉంది. వాళ్లు గనుక గెలిస్తే టాప్-2లోకి వస్తారు. ఇది జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక ఆర్సీబీ కూడా అంతే. లక్నోపై ఆ జట్టు గెలిచే ఛాన్స్ ఎక్కువగా ఉంది. నా అంచనా ప్రకారం ముంబై- ఆర్సీబీ టాప్-2లో నిలుస్తాయి. అదే విధంగా ఈ రెండు జట్లే ఫైనల్లోనూ తలపడతాయి" అని మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. జియో హాట్‌స్టార్‌లో భారత్-ఇంగ్లండ్ మ్యాచ్‌లు?

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. ఈ ఏడాది జూన్‌లో జరగనున్న ఇండియా- ఇంగ్లండ్ టెస్టు సిరీస్ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జియోహాట్‌స్టార్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఈ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను జియోహాట్‌స్టార్ యాప్ అండ్ వెబ్ సైట్‌లో వీక్షించవచ్చు. కాగా వాస్తవానికి 2031 వరకు ఇంగ్లండ్‌లో జరిగే మ్యాచ్‌లను ప్రసారం చేసే అన్ని హక్కులను సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ కలిగి ఉంది. అయితే క్రిక్‌బజ్ రిపోర్ట్ ప్రకారం.. ఈ మార్క్యూ సిరీస్ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జియో హాట్‌స్టార్‌కు సోనీ సబ్-లైసెన్స్ చేసినట్లు సమాచారం. ఈ ఒప్పందం రెండు కంపెనీల మధ్య దాదాపు నెల రోజుల చర్చల తర్వాత జరిగినట్లు సదరు క్రికెట్ వెబ్‌సైట్ తమ రిపోర్ట్‌లో పేర్కొంది. కాగా జియోహాట్‌స్టార్ ఇప్పటికే భారత్ హోమ్ సిరీస్‌లు, ఐసీసీ టోర్నమెంట్‌లు, ఐపీఎల్, ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రసార హక్కులను కలిగి ఉంది. ఇప్పుడు కొత్తగా ఇంగ్లండ్-భారత్ మధ్య టెస్టు సిరీస్ డిజిటల్ హక్కులను కూడా దక్కించుకుంది. ఇక ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో ఇదే తొలి సిరీస్. ఇంగ్లండ్ పర్యటన కోసం భారత జట్టు బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది. కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ నేతృత్వంలో టీమిండియా ఇంగ్లండ్‌కు పయనం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి సీనియర్లు టెస్టులకు వీడ్కోలు పలకడంతో యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఇంగ్లండ్‌తో తలపడనుంది.

